# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



పోచమ్మమైదాన్: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 7: జిల్లాలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. దేశాయిపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరంగల్ డీఎంహెచ్‌వో బీ సాంబశివరావు మాట్లాడారు. మాతా శిశు మరణాలు లేకుండా చూడాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్, ప్రోగ్రాం అధికారులు ఆచార్య, విజయ్‌కుమార్, వైద్యాధికారి భరత్‌కుమార్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, సీవో కొర్నెలు, నాగరాజు పాల్గొన్నారు. కాగా, దేశాయిపేటలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు సాధారణ ఆరోగ్య పరీక్షలతోపాటు కంటి పరీక్షలు చేశారు. ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్, ఆర్‌బీఎస్‌కే బృందం పాల్గొన్నారు.

**ఎంజీఎం దవాఖాన వైద్యుల ర్యాలీ**

వరంగల్ చౌరస్తా: అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం విభాగం ప్రతినిధులు దవాఖాన ఆవరణలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమవారం ఎంజీఎం హాస్పిటల్‌లో నిర్వహించిన ర్యాలీలో అసోసియేషన్ సభ్యులు డాక్టర్ నరసింహులు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

**ఆటోనగర్‌లో ఉచిత వైద్య శిబిరం**

పోచమ్మమైదాన్: వరంగల్ ఆటోనగర్‌లోని బాలుర పరిశీలక గృహంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ విద్యార్థులు రోజూ వ్యాయామం చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పీ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ ఎం.యశస్విని, డెంటల్ స్పెషలిస్టు డాక్టర్ భరత్, పరిశీలక గృహం సూపరింటెండెంట్ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్ట్, షూలు పంపిణీ



విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలు, షూలు అందజేస్తున్న పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 7: మండలంలోని ఊకల్ గ్రామంలో హైస్కూల్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 95 మంది విద్యార్థులకు బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం తన ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో టై, బెల్ట్, బ్యాడ్జీలు, షూలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. కాగా, కొత్తూరులో ముదిరాజ్‌ల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి ఉత్సవాలకు గ్రామ బీఆర్‌ఎస్ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులకు రూ.50వేల నగదు విరాళంగా అందజేశారు. ఇటీవల కాంబోడియా దేశంలో జరిగిన మొదటి ఆసియా పారా త్రోబాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్యం సాధించిన మండలంలోని మైలారానికి చెందిన క్రీడాకారుడు గాడిపల్లి ప్రశాంత్‌కుమార్‌ను సత్కరించి ఆర్థికసాయం అందజేశారు. బీఆర్‌ఎస్, ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల రంగారెడ్డి, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, భూక్యా సురేందర్‌రాథోడ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, అయిత రాంచందర్, గజవెల్లి ప్రసాద్, చందు రామ్‌యాదవ్, సతీష్‌యాదవ్, చిలువేరు సాయిగౌడ్, కోల సంపత్, యూసఫ్, నేతావత్ శ్రీధర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట/నెక్కొండ, ఏప్రిల్ 7: మండలంలోని పర్శ నాయక్‌తండాలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం 400 ఎస్‌ఎఫ్‌టీలో మాత్రమే చేపట్టాలన్నారు. కాగా, క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 5,114 మహిళా సంఘాలకు రూ.11కోట్ల 50లక్షల 78వేల 490ల విలువైన రుణాలను ఎమ్మెల్యే దొంతి అందజేశారు. నర్సంపేట డివిజన్‌కు మంజూరైన ఆరు అద్దె బస్సులను మండలానికి ఒకటి చొప్పున మండల సమాఖ్యలకు రూ.30లక్షల సబ్సిడీ చెక్కులను అందించారు. చెన్నారావుపేట మండలం అక్షయ, భారతీయ మహిళా రైతు ఉత్పత్తి సంఘాల గోదాంల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.30లక్షల (ఒక్కో సంఘానికి రూ.15లక్షల చొప్పున) చెక్కులను ఆయా సంఘాల బాధ్యులను అందజేశారు. అడిషనల్ డీఆర్డీవో రేణుకాదేవి, ఆర్డీవో ఉమారాణి, మండల తహసీల్దార్ రాజేశ్, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, డీపీఎంలు దయాకర్, సరిత, అనిత, కుందేళ్ల మహేందర్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి పాల్గొన్నారు.





కరీమాబాద్: మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కాశీబుగ్గ: సమావేశంలో మాట్లాడుతున్న లలితాయాదవ్

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- ప్రజలు పెద్ద సంఖ్యలో తరలేలా బీఆర్‌ఎస్ శ్రేణులు కృషి చేయాలి
- సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కరీమాబాద్, ఏప్రిల్ 7: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న నిర్వహించనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. సోమవారం 41, 37, 39 డివిజన్లలో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ 25 ఏళ్లుగా ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. పార్టీ సాధించిన విజయాలు కార్యకర్తలు గర్వపడేలా ఉన్నాయన్నారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎల్కతుర్తిలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మహమ్మద్ అలీ, యాకుబ్‌పాషా, బజ్జూరి రవి, అఫ్రీన్, బొల్లం సంజీవ్, శ్రీపాల్, అశోక్, ఫిరోజ్, భిక్షపతి, రాజారాం, రవి పాల్గొన్నారు. బజ్జూరి వాసు, కొమ్మిని సురేష్, తోట సుధాకర్, గొర్రె చేరాలు, వస్కుల శంకర్ పాల్గొన్నారు.

**ప్రజలు పెద్ద సంఖ్యలో తరలేలా చూడాలి**

కరీమాబాద్: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించే పార్టీ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా నాయకులు, కార్యకర్తలు చొరవచూపాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. సోమవారం డివిజన్‌లోని ముఖ్య నాయకులతో ఉర్సులో బీఆర్‌ఎస్ రజతోత్సవసభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, ప్రజలు బీఆర్‌ఎస్ పక్షాన ఉన్నారని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, నాయకులు వనం కుమార్, మరుపల్ల గౌతమ్, శెట్టి మోహన్, పోలెపాక రాజన్‌బాబు, సాదుల రంజిత్, కల్యాణపు వెంకటేశ్వర్లు, నీల యాకయ్య పాల్గొన్నారు.

**సిల్వర్‌జూబ్లీని జయప్రదం చేయాలి**

*బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు లలితా యాదవ్*

కాశీబుగ్గ: బీఆర్‌ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను జయప్రదం చేయాలని రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షురాలు, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఎల్లావుల లలితా యాదవ్ అన్నారు. సోమవారం 14వ డివిజన్‌లోని బాలాజీనగర్ పోచ్చమ్మగుడి ఆలయం వద్ద పార్టీ కార్యకర్తల సమావేశం పత్రి రాజపోషాలు అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సిల్వర్‌జూబ్లీ వేడుకలకు డివిజన్ నుంచి పార్టీ అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయాలని కోరారు. నాయకులు కేతిరి రాజశేఖర్, గండ్రాతి భాస్కర్, పత్తి సుభాష్, పసులాది మల్లయ్య, కొత్తపల్లి యాదగిరి, పస్తం యాదగిరి, సౌరం కల్యాణ్, రాపర్తి శ్రీనివాస్, ఎండీ అఫ్జల్, గంధం గోవిందు, కోరుట్ల శ్రీనివాస్, ఎండీ సలీం, కొత్తపల్లి అనిల్, హరిబాబు, గండ్రాతి నవీన్, కేతిరి సమ్మక్క, సంతోష్, సౌరం అజయ్ పాల్గొన్నారు.



కరీమాబాద్: మాట్లాడుతున్న మరుపల్ల రవి

**పండుగలా జరుపుకోవాలి**

*బీఆర్‌ఎస్ వర్ధన్నపేట డివిజన్ ఫోరం కన్వీనర్ నెరెళ్ల రాజు*



కాశీబుగ్గ: బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవాలను పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ ఉద్యమకారులు పండుగలా జరుపుకోవాలని బీఆర్‌ఎస్ వర్ధన్నపేట డివిజన్ ఫోరం కన్వీనర్ నెరెళ్ల రాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 25ఏళ్లలో బీఆర్‌ఎస్ పార్టీ సాధించిన విజయాలను, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని తెలిపారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ఖాళీ అవుతుందని పేర్కొన్నారు.

## బల్దియా జేఏసీ డైరీ ఆవిష్కరణ

వరంగల్, ఏప్రిల్ 7 : కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో బల్దియా జేఏసీ నూతన డైరీ, క్యాలెండర్‌ను మేయర్ గుండు సుధారాణి సోమవారం కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆవిష్కరించారు. జేఏసీ అధ్యక్షుడు బొట్ల రమేశ్, గౌరవాధ్యక్షుడు ధర్మరాజు, ప్రధాన కార్యదర్శి బాకం సంతోష్‌కుమార్, కోశాధికారి సజ్జన్‌రాజ్, ప్రతినిధులు రాజారపు భాస్కర్, బాలునాయక్, ఆనంద్, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, డీఎఫ్‌వో శంకరలింగం, కార్యదర్శి అలివేలు, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్, హెచ్‌వో రమేశ్ పాల్గొన్నారు.

## 25కిలోల గంజాయి పట్టివేత

నల్లబెల్లి, ఏప్రిల్ 7: ఓ వాహనంలో తరలిస్తున్న 25 కిలోల ఎండు గంజాయిని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్సై గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై తన సిబ్బందితో నారక్కపేట సమీపంలోని జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఓ వాహనంలో ఒడిషా రాష్ట్రానికి చెందిన వర్ష, ప్రవీణ్ రాగా అనుమానాస్పదంగా కనిపించారు. వారి వద్ద ఉన్న బ్యాగును పోలీసులు తనిఖీ చేయగా 25కిలోల ఎండు గంజాయి ఉండగా స్వాధీనం చేసుకుని, నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## బెల్టుషాపులను నియంత్రించాలి

నర్సంపేట, ఏప్రిల్ 7: నియోజకవర్గంలోని మద్యం బెల్టుషాపులను నియంత్రించాలని అవినీతి నిర్మూలన సంస్థ అధ్యక్షుడు పుల్లూరి కుమారస్వామి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పట్టణంలో ఏసీపీ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. బెల్టుషాపులు విచ్చలవిడిగా వెలిశాయని, యువకులు మద్యానికి బానిసై తమ భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బెల్టుషాపులను వెంటనే నియంత్రించాలని కోరారు. జగన్ ఉన్నారు.

## రేపు అరసం సభ

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 7: అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఏర్పడి 90 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 9న హనుమకొండలోని ఆదర్శ లా కళాశాలలో సాయంత్రం 4 గంటలకు అరసం సభ నిర్వహించనున్నట్లు ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకరనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్, విశిష్ట అతిథిగా ప్రముఖ కవి, విమర్శకులు బన్న ఐలయ్య, అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, డాక్టర్ పల్లేరు వీరస్వామి, నిధి, అనిశెట్టి రజిత, కేవీఎల్ చందనాల సుమిత్ర, బూర భిక్షపతి పాల్గొంటారని పేర్కొన్నారు.

# బీఆర్‌ఎస్ నాయకుడికి 'పెద్ది' పరామర్శ



నర్సయ్య అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి/నర్సంపేట, ఏప్రిల్ 7: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్, స్వాతంత్ర్య సమరయోధుడు గుండాల నర్సయ్య(96) వృద్ధాప్యంతో సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సయ్య మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. మృతుడి కుమారుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుండాల మదన్‌కుమార్, కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, సర్పంచ్ నానెబోయిన రాజారాం, సట్ల శ్రీనివాస్‌గౌడ్, పాండవుల రాంబాబు, నాగెల్లి శ్రీనివాస్, గుమ్మడి వేణు పాల్గొన్నారు. సీపీఎం నాయకులు నర్సయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్, వీరాచారి, బొడిగె సమ్మయ్య, గంగారపు లింగయ్య, పల్లె రవి, నారాయణస్వామి, సారయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా, నర్సంపేట పట్టణంలోని 7వ వార్డులో దొంగల ఉప్పలమ్మ(78) అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ పట్టణ ముఖ్య నాయకులు పరామర్శించారు. రైతు సమన్వయ సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ తదితర నాయకులు మృతురాలి భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్‌ఎస్ నర్సంపేట పట్టణ క్లస్టర్ బాధ్యుడు బండి రమేశ్, మాజీ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, 7వ వార్డు అధ్యక్షుడు సంపంగి సాలయ్య, దొంగల సురేష్, మద్దెల సాంబయ్య ఉన్నారు.

# పోలీసు స్టేషన్‌లో ఒకరిపై కుక్క దాడి



కుక్క దాడిలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న కానిస్టేబుల్

వర్ధన్నపేట, ఏప్రిల్ 7: వర్ధన్నపేట పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఓ వ్యక్తిపై వీధికుక్క దాడి చేసి కరిచిన ఘటన సోమవారం జరిగింది. మండలంలోని బండౌతాపురానికి చెందిన సంపత్ తమ కుటుంబ సమస్య విషయంలో సోమవారం సాయంత్రం పోలీసు స్టేషన్‌కు వచ్చాడు. స్టేషన్‌లో ఉన్న వీధికుక్క అతడిపై దాడి చేసి కరిచింది. తీవ్ర రక్తస్రావం అవుతుండడంతో పోలీసులు వెంటనే వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసు స్టేషన్‌లో వీధికుక్కలు ఆవాసం ఉంటూ స్టేషన్‌కు వచ్చే ప్రజలపై దాడులు చేస్తున్నాయని 'పోలీస్ స్టేషన్‌లో వీధి కుక్కల బెడద' శీర్షికన మార్చి 11వ తేదీన నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ప్రజలు పోలీసు స్టేషన్‌కు రావాలంటే కుక్కలను చూసి జంకుతున్నారు. పోలీసులు పట్టించుకోకపోవడంతో కుక్కలు దాడి చేస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఈక్రమంలోనే సంపత్‌ను కుక్క కరవడంతో పలువురు చర్చించుకుంటున్నారు.

# వినతులను వెంటనే పరిష్కరించాలి

**గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్ సత్యశారద**



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్, ఏప్రిల్ 7 : గ్రీవెన్స్ సెల్‌లో బాధితులు ఇచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 93 దరఖాస్తులు వచ్చాయి. సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయకుండా వాటిని పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన 41 దరఖాస్తులు రాగా మిగతా శాఖలకు సంబంధించినవి 52 వచ్చాయి. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ నుంచి జిల్లాకు వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి గ్రామంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులను అదేశించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్‌డీవో కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్‌వో విజయలక్ష్మి, హౌజింగ్ పీడీ గణపతి పాల్గొన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోలుపై అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి సహకార, ఐకేపీ, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి 182 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లక్షా 90 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం, 30 వేల మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, రెండు రకాలు కలిసి 2లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా నిర్ణయించామని అన్నారు. డీఆర్‌డీవో కౌసల్యదేవి, డీసీఎస్‌వో కిష్టయ్య, జిల్లా పౌర సంబంధాల శాఖ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా సహకార అధికారి నీరజ, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మెప్మా డీసీఎం రేణుక పాల్గొన్నారు. కాగా, 'మన ఊరు - మన బడి - మన బస్తీ' కార్యక్రమంపై ఎంఈవోలు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షలో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనుల ఎంబీ రికార్డులను సమర్పించాలన్నారు. డీఆర్‌వో విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం-2007 కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధులను గౌరవంగా చూడాలన్నారు. మానసికంగా హింసించినా, ఆర్థికంగా ఇబ్బందులు పెట్టినా టోల్‌ఫ్రీ నంబర్ 14567కు ఫోన్ చేయాలన్నారు. వయో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్, అనాథలు, ఒంటరి వయో వృద్ధులకు వృద్ధాశ్రమాలు మంజూరు చేయాలని సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆమె చెప్పారు. డీఆర్‌వో విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఏసీపీ తిరుపతి, డీఆర్‌డీవో కౌసల్యదేవి, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఎంజీఎం ఆర్‌ఎంవో శశికుమార్, జిల్లా సంక్షేమశాఖ అధికారి రాజమణి, డీసీహెచ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

**బల్దియాలో..**

గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చిన వినతులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. హనుమకొండ రాజాజీనగర్ నుంచి డబ్బాల వరకు స్మార్ట్‌సిటీ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కొందరు ఇళ్లను కూల్చివేశారని, మరికొందరు ఇళ్లను వదిలేశారని, క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వకర్మ వీధిలో నిర్మిస్తున్న విశ్వకర్మ వసతి భవనం ఎదుట ర్యాంపును రోడ్డు వరకు నిర్మించారని, దీంతో ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీవాసి తిప్పని బాబురావు ఫిర్యాదు చేశారు. న్యూ బృందావన్ కాలనీలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై నిలుస్తున్నదని, అధికారులు వెంటనే డ్రైనేజీ నిర్మించాలని కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. 31వ డివిజన్ న్యూశాయంపేటలో తాగునీటి పైప్‌లైన్ లేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పైప్‌లైన్ వేయాలని కాలనీవాసులు కోరారు. అనంతరం కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ.. గ్రీవెన్స్ వినతులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌లో మొత్తం 120 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 62, ఇంజినీరింగ్ విభాగం 32, ప్రజారోగ్య విభాగం 3, పన్నుల విభాగం 17, తాగునీటి సరఫరా 6 వినతులు వచ్చాయి. ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, డీఎఫ్‌వో శంకరలింగం, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్‌వో రమేశ్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాల్వలో పడి ఒకరి మృతి

పర్వతగిరి, ఏప్రిల్ 7 : మండలంలోని కొంకపాక శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లో జారిపడిన ఎండీ రెహమాన్(28) మృతిచెందాడు. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ ఎల్బీనగర్ మదీనా వీధికి చెందిన రెహమాన్‌తోపాటు ముగ్గురు మిత్రులు ఆదివారం ఆటోలో వచ్చి మద్యం తాగారు. రెహమాన్ ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి గల్లంతయ్యాడు. సోమవారం మృతదేహం తేలగా పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి అన్న ఎండీ ఇమ్రాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## డ్రైవింగ్ లైసెన్స్‌ల కౌంటర్ వద్ద టెంట్

కరీమాబాద్, ఏప్రిల్ 7: ఎండలు మండుతున్నందున రంగశాయిపేటలోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలోని డ్రైవింగ్ లైసెన్స్‌ల కౌంటర్ వద్ద వాహనదారుల కోసం అధికారులు టెంట్ వేశారు. ఇక్కడ డ్రైవింగ్ పత్రాలు సమర్పించే క్రమంలో ఎండతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రవాణాశాఖ అధికారులు టెంట్ ఏర్పాటు చేయడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 'ఏకశిల' సభ్యులకు నగదు అందజేత

కరీమాబాద్, ఏప్రిల్ 7: ఏకశిల పరపతి సంఘ సభ్యులకు రూ.20 వేల చొప్పున నగదును సోమవారం తమ కార్యాలయంలో అందజేశారు. సంఘం అధ్యక్షుడు బోరిగం నర్సింగం మాట్లాడారు. కార్పొరేటర్ సిద్దం రాజు, కమిటీ సభ్యులు అఫ్జలొద్దీన్, తంగెళ్ల దేవేందర్, కొండోజు వీరాచారి, మొయినొద్దీన్, మెంతుల యాదగిరి, నాయిని సరోజన, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 7: వరంగల్ నగరంలో మే 26 నుంచి 28వ తేదీ వరకు జరిగే ఎంసీపీఐ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మోర్తాల చందర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పదహారు నెలలుగా కొనసాగుతున్నా ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలను అమలు చేయడంలేదన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు సింగతి సాంబయ్య, మాదం తిరుపతి, బలుసుకూరి నరసయ్య, రాజేశ్‌నాయక్, బాలగోని రాకేష్, ఇప్ప ఆదినారాయణ పాల్గొన్నారు.

## కాలిపోయిన మక్కజొన్న పంట పరిశీలన

నల్లబెల్లి, ఏప్రిల్ 7: గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా పూర్తిగా కాలిపోయిన మండల కేంద్రంలోని ముటికే వీరయ్యకు చెందిన మక్కజొన్న పంటను ఏఓ రజిత సోమవారం పరిశీలించారు. రెండు ఎకరాల్లో సాగు చేయగా ఎకరం పది గుంటలు పూర్తి కాలిపోయిందని, పంట నష్టాన్ని అంచనా వేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఏఈవో శ్రీకాంత్‌రెడ్డి బాధిత రైతు పాల్గొన్నారు.

## 40వ డివిజన్‌లో సన్నబియ్యం పంపిణీ

కరీమాబాద్, ఏప్రిల్ 7: ప్రభుత్వం రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని సోమవారం 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తన డివిజన్‌లోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎనబోతుల లావణ్య, ఎనబోతుల సాంబయ్య, బైరి నాగమణి, తుమ్మ లక్ష్మణ్, మాటేటి నీరజ పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరికి జైలు

గీసుగొండ, ఏప్రిల్ 7: గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాకకు చెందిన గంద్రకోట విజయ, తేజవత్ సునీత పలుమార్లు గుడుంబా అమ్ముతూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డారు. వారిపై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. సోమవారం గుడుంబా అమ్ముతూ మళ్లీ పట్టుబడటంతో ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి తహసీల్దార్ రియాజుద్దీన్ ఎదుట హాజరుపరిచారు. బైండోవర్ ఉల్లంఘించినందున వారిని జైలుకు పంపాలని తహసీల్దార్ ఆదేశించగా ఎక్సైజ్ ఎస్సై జ్యోతి నర్సంపేట జైలుకు తరలించారు. 20నెలల్లో గుడుంబా, గుంజాయి కేసుల్లో బైండోవర్ చేసిన వారిపై రూ.14లక్షల 80వేల జరిమానా విధించినట్లు తహసీల్దార్ తెలిపారు.

## మార్కెట్ సందర్శించిన అగ్రికల్చర్ విద్యార్థులు

కాశీబుగ్గ, ఏప్రిల్ 7: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సోమవారం ఆచార్య జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ విద్యార్థులు సందర్శించి పరిశీలించారు. మిర్చి, పత్తి, పల్లి, పసుపు, అపరాల యార్డుల్లో రైతులతోపాటు వ్యాపారులతో మాట్లాడి క్రయవిక్రయాల తీరు, డబ్బుల పేమెంట్ వివరాలు సేకరించారు. మార్కెట్ సెక్రటరీ జీ రెడ్యా, గ్రేడ్-2 సెక్రటరీ శ్రీరామోజు రాము పాల్గొన్నారు.

## గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

చెన్నారావుపేట, ఏప్రిల్ 7: గిరిజన ముట్టడికి వెళ్తున్న మండలంలోని గిరిజన నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. గిరిజన నాయకులు బోడ మురళినాయక్, సుభాష్ మాట్లాడుతూ గిరిజనులకు ట్రైకార్ రుణాలను ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న రూ.219కోట్లు లబ్ధిదారులకు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

నర్సంపేట, ఏప్రిల్ 7: మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి నర్సంపేట సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ మూడు రోజుల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించారు. నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 3న పట్టణంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా నెక్కొండ మండలం అమీన్‌పేటకు చెందిన మాలోత్ దేవేందర్, నర్సంపేట పట్టణం కుమ్మరికుంట కాలనీకి చెందిన చతరాసి సురేష్ మద్యం తాగి వాహనాన్ని నడుపుతూ పట్టుపడ్డారు. నిందితులను నర్సంపేట కోర్టులో సోమవారం హాజరుపరచగా మేజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ మూడు రోజుల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

## డాక్టర్ భరత్‌కుమార్‌కు అరుదైన గౌరవం

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 7: వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ ప్రొఫెసర్ బీఆర్ భరత్‌కుమార్‌కు అరుదైన గౌరవం దక్కింది. కాకతీయ మెడికల్ కళాశాల ఆఫ్తమాలజీ విభాగాధిపతిగా సేవలు అందిస్తున్న ఆయనకు ఏప్రిల్ 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఢిల్లీలో ఆసియా పసిఫిక్ అకాడమి ఆఫ్ ఆఫ్తమాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ అంతర్జాతీయ సదస్సులో శాస్త్రీయ ఉపన్యసించే అవకాశం దక్కింది. దీంతో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని సైంటిఫిక్ లెక్చర్ ఇచ్చిన మొదటి వరంగల్ ఆఫ్తమా లజిస్ట్‌గా ఆయన గుర్తింపు పొందారు. 27దేశాల ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు.

## పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

నర్సంపేట, ఏప్రిల్ 7: విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'పోటీ పరీక్షలు-విద్యార్థుల సన్నద్ధత' అనే అంశంపై వర్క్‌షాపులో ప్రిన్సిపాల్ మాట్లాడారు. ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, బిల్ల శ్రావణి, సోమయ్య, రహీమొద్దీన్, కమలాకర్, రాంబాబు, వీరన్న, రజిత, డాక్టర్ సంధ్య ఉన్నారు.

## తాటిచెట్టు నుంచి పడి గీత కార్మికుడి మృతి

వర్ధన్నపేట, ఏప్రిల్ 7: తాటిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు పడి ఓ గీతకార్మికుడు మృతిచెందిన ఘటన మండలంలోని నల్లబెల్లిలో సోమవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గీత కార్మికుడు మంజుల అనిల్‌గౌడ్(35) రోజూ మాదిరిగా ఆదివారం తాటిచెట్టు ఎక్కి కల్లు తీసేందుకు వెళ్లాడు. చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. తల, పక్కటి ఎముకలు, పలుచోట్ల గాయాలయ్యాయి. ఆదివారం సాయంత్రం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అనిల్ మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**




★ ప్రముఖ ఆయుర్వేద క్లినిక్‌లో రిసెప్షనిస్ట్ మరియు అసిస్టెంట్‌గా చేయుటకు డిగ్రీ పూర్తి చేసిన యువతి కావలెను. వెంటనే సంప్రదించండి: సెల్: 8520902105.
NTW-000

**PLOT FOR SALE**



★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

**LOSS OF DOCUMENT**

★I, BEERAM BHARGAVI aliyas KALYANI, W/o BEERAM VENKAT REDDY. H.No. 2-10-405, Road No. 3D, Teachers Colony Phase-II, Hanumakonda, TG. have lost my Original Link Doument No. 280/1995, Plot No. 23, Extent of 288.88 sq.yds. Situated at Bheemaram, Hasanparthy, Hanumakonda. While travelling from KUC to Bheemaram by Auto On 03-04-2025 if anybody found Please Call Me: 9950258493.
NTW-6581

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565